

# "ఈశ్వర అల్లా తేరే నామ్"

యం. ఉమామహేశ్వరరావు

జగదాంబ సెంటర్‌కు ఉత్తరంగా ఉన్న యూనివర్సల్ కళ్ళద్దాల షాపు ముందున్న సిమెంటు రోడ్డు రంగు రంగుల ముగ్గు ముక్కలతో నిండిపోయి ఉంది.

తెలుపు. నలుపు. ఎరుపు. పసుపు.... అనేక రంగులు. ఆకాశమంత ఆకల్ని కడుపులో దాచుకుని

లాగా ఆకాశం వంకా, నేలవంకా రొప్పుతూ వచ్చి పోయే వాళ్ళవంకా చూస్తున్నాడు కుంటి యూసఫ్. ఆ రోడ్డుకు ఆనుకునే ఓ ప్రక్కగా ఉన్న జై ఆంధ్రా కళ్ళ కొట్టు ఒంటరిగా ఉంది. అప్పుడప్పుడే వెలిగిన జై ఆంధ్రా ఉద్యమం చల్లారిపోక అటూ - ఇటూ మారి. మాటపడిన అధికార్లను కలిసి.... ఆ

స్థలంలో కిళ్లీ బడ్డీ పెట్టుకున్నాడు సింహాచలం

సింహాచలం కుంటి యాసీనుకు పెట్టిన ముద్దు పేరు గోలీ సోడాగాడు రోజూ అక్కడుండే సమయంలో కొంచెం అరడజను సార్లయినా, ట్రిప్పుకు ఇరవై పైసలిచ్చి గోలీ సోడా త్రాగే యాసిన్ మీద సింహాచలానికి అభిమానం ఉంది అంతకుమించి వాడి కుంటితనం మీద "నా" అంటూ ఎవరూ లేని వాడిమీద, జాలి ఉంది

ఆ రోజు ఆకాశం నిండుగా దూదిపింజల్లా మబ్బులు తేలి అందంగా, ఆహ్లాదంగా ఉంది సాయంత్రం అయిదు గంటలు, ఒంటిమీదన్న చొక్కా అనబడే ఓ చిరుగుల పాతను విప్పి, దాన్ని అక్కడికి కాస్త దగ్గర్లో నేలమీద పరచేడు యాసీన్

యాసీన్‌కు తల్లీదండ్రీ ఎవరూ లేరు చిన్నప్పుడే పోయారు వాళ్ళు గుర్తుకొచ్చినప్పుడల్లా, వాడి కళ్ళల్లో కసిన్ని కన్నీళ్ళు చిప్పిల్లుతుంటాయి వాళ్ళే బతికుండి వుంటే తనీ స్థితికి వచ్చేవాడిని కాదని అనుకుంటూ వాపోతుంటాడు

కుంటి కాలిని కొద్దిగా నేలకు వంచి, మరో కాలి మోకాలును నేలమీద బలంగా మోపి, క్రిందనున్న సుద్దముక్కల్లోంచి ఓ ముక్కను తీసేడు తీసిన ఆ సుద్ద ముక్క తెలుపుది ఆ ముక్కను కుడిచేతి వ్రేళ్ళ మధ్య యిరికించి నేల మీదకు బాగావంగి బొమ్మను గీయడం వాడి అలవాటు

అలా నేలమీద బొమ్మల్ని గీయడం వాడికి ఎవ్వరూ నేర్పలేదు. ఏ చిత్రకారుడి దగ్గరా శిష్యరికం చేయలేదు

ఈ దేశంలో అందునా హిందువుల్లో మనుషుల-కుండే బలహీనతలు వాడికి తెలుసు

ఆకలేస్తున్నది బాబూ' అని యింటింటికి తిరిగినా కనికరించి యిన్ని మెతుకులు విదిల్చనివాళ్ళు, అరవై ఆరు కోట్ల దేముళ్ళ పేర్లతో పూజలు చేస్తారు. ఆ దేవుళ్ళలో ఏ దేవుడి బొమ్మయినా కంటబడితే శిరస్సొంచి నమస్కారం చేస్తారు అందుకనే కాస్తంత పెట్టుబడినీ... మరి కాస్త శ్రమనీ ఖర్చుపెట్టి, ఆ దేవుళ్ళలో ఎవరో ఒకర్ని రోజూ ఆ నడి రోడ్డుమీద రంగు రంగుల్లో ఎక్కించేస్తుంటాడు.

కన్నెత్తి చూసిన మనిషెవరైనా కదిలిపోలేరు. కానో, పరకో విదల్చకా మానరు బీటు కాసే పోలీసు జవానుకూ, సోడా కొట్టువాళ్ళకూ, కిళ్ళీబడ్డీ సింహాచలంకూ, కార్లోనూ, స్కూటర్ల పైనా అటూ-ఇటూ కదిలే పెద్దవాళ్ళకి వుండే ఈ సైకాలజీని పదిహేనేళ్ళ ప్రాయంలోనే తెలుసుకున్నాడు యాసీన్ అందుకే ఇది ఎంచుకున్నాడు.

కుంటి యాసీన్ ఆకలి భూమ్మీద పెరిగిపోతున్న పాపంలా క్షణం క్షణం పెరిగిపోతోంది.

పాప భారం మోయలేక ఖాయిలాపడ్డ భూదేవిలా గిజ గిజలాడిపోయాడు.

ఆ తరువాత తేరుకున్నాడు. తేరుకున్నాక అలవాటుగా కిళ్ళీ కొట్టు సింహాచలాన్ని ప్రాధేయపడి ఓ సోడా త్రాగి, కడుపు మంటను అప్పటికి తాత్కాలికంగా జోకొట్టేశాడు

భగ భగ మండే వాడి ఆకలి మంట మీద ఆ నీళ్ళు పడి ఓ కాస్సేపు వాడినా మంటల్నుంచి రక్షించాయి

తిరిగొచ్చి రోడ్డుమీద ఒరగా తన మామూలు కార్యక్రమం మొదలుపెట్టేడు

ముందు ఏ బొమ్మ గీయాలా? అన్న సందేహం కలిగింది మొన్న రాముడు, నిన్న క్రిష్ణుడు మరివాళో??

రాముడి బొమ్మ వేసినాడు మూడ్రూపాయల చిల్లరా, క్రిష్ణుడి బొమ్మ వేసినాడు నాల్రూపాయల చిల్లరా దొరికేయి

బొమ్మను సమయానుకూలంగా ఎంచుకుని గీయడం ఈ మధ్యనే అలవాటయింది యాసీన్‌కు

నగరంలో నేటి చిత్రాల వరుసలో రోజూ ఆ జంక్షన్‌లో వాడు వేయబోయే బొమ్మనూ ఎవరేనా పేపరు వాళ్ళు వేసినా అందులో తప్పుండదనే అనుకోవచ్చు అందుక్కారణం' వాడు రోజూ నగరంలో పౌరాణికాలు సినిమాలు ఆడితే ఆ కోవకు చెందిన బొమ్మలూ, జానపదాలు ఆడితే ఆ రకపు బొమ్మలూ గీచి జనం టేస్ట్‌తో తనూ భాగం పంచు-కుంటుంటాడు

ఆ రోజు నగరంలో ఎక్కడా పౌరాణికం సినిమా లేదు

జానపదమూ లేదు సాంఘికాలున్నాయి అందుచేతనే వాడో నిముషం పాటు బొమ్మ గురించి ఆలోచనలో పడ్డాడు ఆలోచిస్తున్న యాసీన్‌కు ఎదురుగా గోడమీద అంటించిన ఓ రెండు వాల్-పోస్టర్లు కనిపించాయి

అందులో ఒకటి హిందూమతము గురించీ, మరోటి ముస్లిమ్ ఉద్ధరణ గురించీ వ్రాయబడి వున్నాయి

రంగు రంగుల అక్షరాలతో అందంగా ఆకర్షణీయంగా కనిపించాయవి ఎప్పుడో రెండు మూడు నెలల క్రిందట పూర్ణా మార్కెట్ సెంటర్లోనూ మసీద్ కానాలోనూ జరిగిన బహిరంగ సమావేశాలు గుర్తొచ్చాయి ఆ వెంటనే మెరుపులాంటి ఆలోచన తటాలున వాడి మెదడులో ప్రవేశించింది


ఆ ఆలోచన ముందు కాస్త భయాన్ని కలిగించినా ఆ తరువాత ఎనలేనంత ధైర్యాన్ని కలిగించింది

తను అడుక్కుంటాడు చేయి సాచి మాత్రం గాదు

తన రెక్కల్ని ముక్కలుగా చేసుకుని, ఆ ముక్కల్లోంచి రంగు రంగులుగా నేలమీద రూపుదాల్చే బొమ్మలు చూపించి, ఆ బొమ్మల్లోంచి, ఎదుటి మనిషి గుండెల్లోకి ధైర్యంగా సాగే భక్తిలోంచి తన చిన్న పొట్ట నింపుకుంటూ వుంటాడు

చాలామందికి మల్లే తను పనీ పాటా లేని సోమరి మాత్రంగాదు తను నేర్చుకున్న విద్యవల్ల, అది తనకందించే ఇన్ని మెతుకుల కోసం తనా బొమ్మలు వేస్తాడు తను గీచిన బొమ్మలు సంపాయించే ప్రతి నయాపైసాని ఒక్కో అన్నం మెతుకుగా మార్చి తను బ్రతుకుతున్నాడు

ఆలోచనలు ఆపేసి చక చకా సుద్దలు మారుస్తూ, బొమ్మలు గీయసాగేడు ఆ రూపం ఒకటిగాదు రెండూగాదు సంయుక్తమైన బొమ్మ అది భిన్నత్వంలో ఏకత్వం సాధించే గుర్తు అది కుంటి యాసీన్ మనస్సులో ముందుగా మంద్రంగా మొదలై చివరకు బలంగా రూపుదిద్దుకుంటున్న చిత్రం అది ఆ బొమ్మకు అతను వాడుతున్న రంగులు, ఇస్తున్న అందం అప్పటికే ఆ రోడ్డు వెంబడి నడిచే జనాలను పట్టి ఆపేసేయి ఆగి, ఆగి, మరోసారి, మరో సారి చూసేలా చేసేసాయి



*   *   *

తన చుట్టూ తను గీచిన బొమ్మల చుట్టూ మూగిన జనం వేపు ఆశ నిండిన కళ్ళతో చూసేడు కుంటి యాసీన్

ఎంతో భక్తిగా చూస్తున్నారు కొందరు

భయంగా, చూసేవాళ్ళు యింకొందరు అలవోకగా చూసి చూడనట్లుగా చూసేవాళ్ళు మరికొందరు అందరి దృష్టి బొమ్మల మీదనే వున్నా యాసీన్ దృష్టి మాత్రం బొమ్మలకు కొంత దూరంలో తాను పరిచిన చింకి చొక్కా మీదనే వుంది

అలా ఆ చింకి చొక్కా మీద అప్పటికి ఒక్కటి కూడా చిల్లర నాణెం పడలేదు అందరూ చూస్తున్న వాళ్ళే

అందరూ మెచ్చుకునే వాళ్ళే 'బాగుంది' అనుకుంటున్న వాళ్ళ ముఖాలకేసి జాలిగా చూస్తున్నాడు

పట్టి, పట్టి, చూస్తున్న వాళ్ళ దృష్టి కేసి 'ఆశగా చూస్తున్నాడు వాడి గుండెల్లో కదిలే ఆశ రెక్కల్ని విదిలించుకుంటోంది

భగవంతుడా! వీళ్ళ గుండెల్లో దయ పుట్టించు నా మీద దయ జాలి పుట్టించు నా చిన్ని కడుపులో కిన్ని గంజినీళ్ళు పోయేలా చూడు

యాసీన్ గొంతు మూగగా పలికింది మనస్సు జాలిగా రోదించింది

క్షణాలు నిముషాలుగా

నిముషాలు గంటలుగా మారిపోతున్నాయి వెల్తురు తగ్గడం ప్రారంభించింది

జనం పైసలేమీ విదల్చకుండానే పోతున్నారు కొందరికి, ఆ బొమ్మల క్రిందనే వాడు తెలుగులో గుండ్రంగా అందంగా రంగు రంగులుపయోగించి వ్రాసిన పేర్లు మాత్రం ఆకర్షించాయి

మనసులో చిన్నగా చదువుకుని వెళ్ళేవాళ్ళు, బిగ్గరగా వాడి ముందే చదివి ఓసారి పెద్దగా నవ్వి వెళ్ళిపోయేవాళ్ళు, అందరూ చదివే ఆ పేర్లు, వాడి ఆలోచనల్లోంచి వాడి మనస్సు అరల్లోంచి కొద్ది సేపటికి ముందే బయటి కొచ్చి ఆ బొమ్మల క్రింద, ఆ నేల మీద, ముచ్చటగా వ్రాయబడినాయి

"ఈశ్వర అల్లా తేరే నామ్" అని

# ఈశ్వర, అల్లా తేరేనామ్

★ ★ ★ ★ ★ ★

బొమ్మ దగ్గరే కూచుని దుఃఖంతో గుండెలు నిండిపోగా మౌనంగా రోదిస్తున్నాడు 'కుంటి యాసీన్' నేల మీద పరిచిన చింకి చొక్కా మీద పడిన చిల్లర పైసలు ఆకాశంలో అక్కడక్కడా కమ్మి వున్న మబ్బు తునకల్లా ఒకటీ అరా కన్పిస్తున్నాయి ఆ పైసల్ని చూస్తూ అవి ఏరి తీసుకుందుకు మనస్సు రావడం లేదు

భగవంతుడా! ఈ రోజు ఏం జరగబోతోంది? ఆకలితో నా ప్రాణాలు పోయే రోజు వచ్చిందా? ఇన్ని గెంజి మెతుకుల కోసం ప్రొద్దుట్నించి పడిగాపులు పడి వుంటే నాకు దక్కేది కడివెడు కన్నీటి చుక్కలేనా??

గుండె అరల్లోపల్నుంచి ఉబికుబికి పొర్లుతోంది కన్నీటి కెరటం ఆ కడుపులో మండుతున్న ఆకలి కడుపును కోసేయసాగింది నాలుక తడారిపోయింది పెదాలు పొడిపొడిగా మారిపోయాయి

మోసం వంచన కుళ్ళు – కల్మషం ఎరుగని ఆ అమాయకపు ప్రాణి చేతుల్లోంచి రంగురంగుల అలంకారాలతో అందంగా వున్న ఆ బొమ్మ వాడికేసి జాలిగా చూస్తున్నట్లుంది

మేం ఏం చేస్తాం? నీ ఖర్మ! నీ ప్రారబ్ధం! ఆకలితో చావడం దుఃఖంతో లబలబలాడిపోవడం నీ వంతు"

పూజా, పునస్కారాలు లేక దేవుడి విగ్రహాలు సైతం బూజు పట్టి వెల వెల బోతున్న ఈ రోజుల్లో, ఈ నేల మీద నువ్వు గీచిన బొమ్మలొక లెఖ్ఖా?' అన్నట్లుగా చూస్తున్నాయి

బొమ్మల క్రింద వ్రాసిన పేర్లు ఎఱ్ఱగా సింధూరపు రంగుతో ప్రకాశిస్తూ వాతావరణాన్ని మరింత ప్రకాశవంతం చేస్తున్నాయి

అదే సమయంలో

అక్కడికి ఒక ఇరవై, పాతిక గజాల దూరం నుంచి ఎవరో మనుష్యుల గుంపు ఏవేవో అరుస్తూ అటువేపు రావడం కన్పించింది అంతవరకూ యాసీన్ కళ్ళల్లో రాలుతున్న కన్నీరు ఆగిపోయింది

క్షణాల మీద వాడి శరీరం నరనరానా, మనస్సు అరలనిండా 'ఆశ' వ్యాపించింది

కుంటి కాలును బలవంతంగా లాక్కుంటూ సరిగ్గా, వాళ్ళు వస్తున్న త్రోవకు అడ్డంగా కూర్చున్నాడు చేతులు రెండూ జోడింపబడి వున్నాయి వాడి కళ్ళు అశ్రు భాండాలై నిండి వున్నాయి వాడి ఆకలి బాధ అప్పటికి వాడిని క్షమిస్తూ కాస్సేపు 'విరామం' ప్రకటించింది

గుంపు నుంచి కోరస్‌గా వినిపిస్తున్న ఆ పాట

గుంపు నుంచి కోరస్‌గా వినిపిస్తున్న ఆ పాట కుంటి యాసీన్ మనస్సును సోకింది

పుట్టుకతు ముస్లిమ్ అయినా జాతీ, మతం, కులం, గోత్రం ఎంచలేని కటిక దరిద్రంతో మ్రగ్గిన వాడు కావడంతో భాషా సమానత్వం, భావ సమానత్వం ఆ పసిగుండెల్లో ఏనాడో చోటు చేసుకుని వున్నాయి

గుంపు దగ్గరైంది ఆ రోడ్డు మీద అడ్డంగా కూర్చున్న కుంటి యాసీన్‌ను చూసిందా గుంపు

వాడు అందంగా వేసిన బొమ్మల్ని పరిశీలించింది అందులో కనిపించే రూపాల్ని కాస్సేపు తర్జన, భర్జనలు చేసింది వాళ్ళలో వాళ్ళు ఏవేవో సైగలు చేసుకున్నారు

"ఈ బొమ్మలు గీచి క్రింద పేర్లు వ్రాసింది నువ్వేనా??

ఓ కరుకు స్వరం కుంటి యాసిన్‌ను ప్రశ్నించింది ఆ స్వరంలోని తీవ్రతకు ఎండుటాకులా కంపించిపోయేడు యాసీన్

అవునన్నట్లుగా తలపంకించాడు తల పంకిస్తూనే రెండు చేతుల్నీ జోడించి యిన్ని పైసల్ని రాల్చమన్నట్లుగా సైగలు చేసేడు ఏమీ మాట్లాడకుండా

వాళ్ళు మాట్లాడలేదు మొదట మౌనంగా వూరుకున్నారు వాళ్ళ మౌనం వాడిలో ఆశను పెంచింది

"నీకు డబ్బులు వేస్తాం! నీకింత తిండి కడుపు నిండా పెట్టిస్తాం నువ్వెప్పుడో పని చేయాలి చేస్తావా??"

అన్నాడొకడు ఆ గుంపులోంచి చేస్తానన్నట్లుగా తల వూపేడు యాసీన్.


తెల్ల వెంట్రుకలు నల్లపర్చుము

మేము యెక్కువగా ప్రశంశించదలచలేదు. మా ఆయుర్వేదక తైలము తెల్లవెంట్రుకలను కుదుర్లనుంచి నల్లబర్చి, తెల్లవెంట్రుకలు రాకుండా అరికట్టును. మెదడుకు, కళ్లకు పుష్టిని కలిగించును. మందు గుణం ముందు ధర ఆలోచించదగినది కాదు. పూర్తి కోర్సుకు, పోస్టేజి, ప్యాకింగ్ ఖర్చులు లేకుండా రు. 41/- మీ అడ్రసు ఇంగ్లీషులోనే వ్రాయండి.

SUNITA AYURVED BHAVEN
LALBIGHA (GAYA) [A.D.]



వరుడు కావలెను

చాలా తెలుపు అందమయిన, ఉన్నత కుటుంబమునకు చెందిన హరితసవైదీకి బ్రాహ్మణ, బ్యాంకులో పనిచేస్తున్న 25 సం॥ కన్యకు, చక్కటి 30॥ సం॥ లోపు ఆఫీసరు కావలెను. వివరాలతో శ్రీ మోహనరావు 6–3–630/2, ఖైరతాబాద్, హైదరాబాద్–500004కు వ్రాయండి.



ఆంధ్రపత్రిక


దినపత్రికలో


* మన సినిమాలు

* వింత యదార్థం

శీర్షికలు

చూస్తున్నారా ?




ముందిది చెప్పు! నువ్వు హిందువ్వా? ముస్లిమ్‌వా?

ఈ ప్రశ్న వాడి గుండెల్ని నిలువునా చల్చిపారేసింది ఆ కళ్ళల్లో అంతవరకూ ఆపిన కన్నీటి బిందువులు యిక ఆగలేమంటూ బైటకు ఒచ్చేసేయి

"ఏమని చెప్పాలి?

హిందువుననా? ముస్లిమ్‌ ననా! హిందూముస్లిమ్‌ననా!! ఏమని చెప్పాలి?? అసలు తనెవరు? తనదేమతం?

మనిషి, అలవికాని విజ్ఞానంతో అంతరిక్షంలో అడుగులు వేస్తూ, సృష్టి రహస్యాల్ని ఒక్కొక్కటీ ఛేదించుకుంటూ పోతున్న ఈ కాలంలో యింకా కులాన్ని, మతాన్ని కంచుకోటల్లా తన చుట్టూ బలంగా తానే నిర్మించుకుంటున్నాడు

కులం పేరుతో .మతం పేరుతో కక్షలు పెంచుకుని కత్తులు నూరుతున్నాడు మానవతను మంటగలిపి, దానవత్వాన్ని ఆశ్రయిస్తున్నాడు అసలు ఆకలికి కులం వుందా? వుంటుందా?మానవత్వానికి మతం ఉందా? వుంటుందా??

న్యాయాన్ని, ధర్మాన్ని కులంతోనూ, మతంతోనూ ముడిపెడుతున్న ఈ సంకుచిత మనస్తత్వం మనిషి ఒక్కడిలోనే ప్రబలిపోతోంది

ఆకలితో అడుక్కుతినే వాడూ, వాడికింత అన్నం ముద్దను పెట్టేవాడూ ఆకలితో కేకవేసేవాడూ, వాడికింత న్యాయాన్ని కలిగించేవాడూ మనిషి అటువంటి ఈ మనిషికి కులం ఎందుకు? మతం ఎందుకు??

హిందూవైతేనేం? ముస్లిమ్‌ అయితేనేం?!

దేవుడనేవాడు ఒక్కడే వుంటే, వాడికెన్నెన్నో పేర్లు పెట్టి తను ఆనందిస్తూ ఎదుటివాడిని అమానుషంగా చూస్తున్న వీళ్ళను ఆ దేవుడు నిజంగా వీళ్ళను నరకంలోకి నెట్టి తీరాలి సమానత్వం నేర్చుకుని, సంకుచిత స్వభావం విడిచిపెట్టేవరకూ కరుకుదనాన్ని చూపించాలి వీళ్ళమీద

తన మనస్సులో అల్లిబిల్లిగా అల్లుకుంటున్న ఆలోచనలతో మౌనంగా వుండిపోయాడు కుంటి యాసిన్

వాళ్ళు మాత్రం మౌన ధారణ చేయలేదు బీకరంగా క్రూరంగా అనుమానంగా చూస్తున్నారు వాడికేసి

నిజం చెప్పకపోతే నిన్నిప్పుడు ఏమైనా చేస్తాం అన్నట్లుగా వున్నాయి వాళ్ళ ముఖాలు

వివేకం హెచ్చరించింది యాసీన్‌ను

## జంతు ప్రయోగాలపై ఆంక్షలు !

విజ్ఞాన పరిశోధనలకు జంతు ప్రయోగాలపై ఆంక్షలను విధిస్తూ పశ్చిమ జర్మనీ ఆహార, వ్యవసాయ మంత్రి కొన్ని ప్రతిపాదనలు చేశారు వీటి ప్రకారం ఒక వ్యాధినుండి రక్షణ కల్పించడానికి, కొత్త ఉత్పత్తులని పరీక్షించడానికి జరిగే ప్రయోగాలకు ప్రత్యామ్నాయం లేని వాటికి మాత్రమే జంతువులపై ప్రయోగాలను అనుమతిస్తారు ఈ ప్రతిపాదనల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేసినట్లు తెలియ వస్తున్నది శాస్త్రవేత్తలు కూడా కొంతవరకు తమ ఆమోదాన్ని తెలియచేశారు జర్మను విశ్వ విద్యాలయ ప్రొఫెసరు నీట్స్ పీటరు తాప్కేకు ప్రత్యామ్నాయ పద్ధతులను సూచించినందుకు 20 వేల మార్కులు బహుమతి లభించింది కొన్ని ప్రయోగాలకు కుందేళ్ళకు బదులు కోడిగ్రుడ్లను ఉపయోగించు వచ్చునని ఆయన కనుగొన్నారు ఆయన పరిశోధనల వలన వేలాది కుందేళ్ళు సంరక్షింపబడుతాయి (గ్లోబల్)

హిందూవునైనా ముస్లిమ్‌నైనా నా జాతితోనూ, నా మతంతోనూ తమకు పనేముంది బాబుల్లారా!!

నాది మనిషి కులం నా మతం మానవత్వం నా వృత్తి ఆకలేస్తే రెక్కలు ముక్కలు చేసుకుని తోచిన బొమ్మలు గీసుకుని యిలా పైసల కోసం ఆరాటపడ్డం నా చిన్ని పొట్టకింత తిండికోసం ఈ బొమ్మల్ని గీస్తున్నాను దయతో మీరు విదిల్చే పైసల్తో పొట్ట పోషించుకుంటున్నాను

నెమ్మదిగా అన్నాడు కుంటి యాసిన్

వాడి సమాధానానికి వాళ్ళు ఆశ్చర్యపోయారు

అయినా నువ్వెడివైనా మా కనవసరం యిప్పుడు ముందు ఈ బొమ్మను చెరిపేయ్! క్రింద రాసిన అక్షరాలూ చేరిపెయ్!! నీకు డబ్బులిస్తాం, మేం చెప్పిన బొమ్మనే వెయ్యాలి నువ్వు మేం వ్రాయమన్నదే వ్రాయాలిప్పుడు "

హూంకరిస్తూ అన్నాడొకడు

కుంటి యాసీన్ పరిస్థితి మరీ ఇరకాటంలో పడింది అవునంటే పోయేదీ కాదంటే జరిగేదీ తనకే


ఇందాకటి నుంచి వాళ్ళ మీద కలిగిన గౌరవం, వాళ్ళు పైసలేస్తారన్న నమ్మకం రెండూ పోయాయిప్పుడు

రెండు చేతులూ జోడించాడు

మీరు డబ్బులు వేయకున్నా ఫరవాలేదు నాకింత తిండిని పెట్టించకపోయినా ఫరవాలేదు బాబూ!! కానీ మీరు చెప్పిన పని చేయలేను దయచేసి అటువంటి అసమానతల్ని నాకు నేర్పకండి బాబూ!!" అన్నాడు

అంతే!! ఆ సమాధానం రెచ్చగొట్టింది వాళ్ళను

"చూస్తారేంరా?! కదలండి ముందీ బొమ్మల్ని చెరిపేయండి ఈశ్వరుడూ అల్లా ఒకటే ఎలా అవుతారు? ఎప్పటిదో బూజపట్టిన పాటను వ్రాసి, చేతికొచ్చినట్లు బొమ్మ వేస్తే, చూస్తూ పోయేందుకు రాలేదు మనం!! ఊ చెరిపెయ్యండీ బొమ్మల్ని!




ఆ గుంపు తేనెటీగల గుంపులా ముంచుకురికింది నిర్ఘాంతపోయాడు కుంటి యాసీన్

కుంటి కాలును కదుపుకుంటూ వాళ్ళు ముందు-కొచ్చి, వాళ్ళు తన బొమ్మల్ని చెరపకుండా వాళ్ల కాళ్ళ మీద పడిపోయాడు

"బాబూ!! ఇంచాకలా మీరు పాడుతూ వచ్చిన ఆ పాటను వెంటనే మర్చిపోయారా!? ఆ పాట కర్థం – పరమార్థం ఉన్నాయి గదా! అది బూజు పట్టిన పాటగాదు బాబూ!!

## ఈశ్వర, అల్లా తేరేనామ్

రాబోయే జనాలకోసం చెప్పింది

మనిషికీ మనిషికీ మధ్య సమానత్వాన్ని, వేర్వేరు పేర్లతో ఉన్న భగవంతుడినీ ఒక్కటే "అన్న భావంతో నూ పుట్టిందా పాట"

ఇంకా ఏదేదో అంటున్నాడు కుంటి యాసీన్ వాడి ఆక్రందాన్ని వినిపించుకోలేదు వాళ్ళు

ప్రతి చర్యకూ ప్రతి చర్య ఉంటుందెప్పుడూ మతం మంచినీ చెడునీ చేస్తుంది మందు మంచి ఫలితాన్ని ఎక్కువైతే దుష్ఫలితాన్నీ ఇస్తుంది

కాకితో కబురందించో కర్ణపిశాచి చెవిలో ఊదించో తెలీదుగాని ఆ భీభత్సం ప్రారంభం అయిన మరు నిముషంలో నే మరో గుంపు అంచెలమీద క్షణాలమీద చేరుకుందక్కడికి

ఒకటి కేథోడ్ అయితే మరోటి యానోడ్ ఒకటి ప్లస్ అయితే మరోటి మైనస్ .

ఒకటి ఇంటూ అయితే మరోట డివిజన్

అక్కడకు చేరిన ఆ గుంపు చేతుల్లో కర్ర-లున్నాయి వాళ్ళ మొలల్లో కత్తులున్నాయి వాళ్ళ గుండెల్లో మతవిద్వేషంతో రగులుతున్న మంట-లున్నాయి

అవతల వర్గం అన్యాయంగా ఓ అమాయకుడి బొమ్మల్ని కాలరాయడం వాళ్ళల్లో నిప్పులు రగిల్చింది

అంతే!!

చేతులు కలసేయి కర్రలు గాల్లోకి లేచాయి కత్తులు మొలలనుంచి బయటకు వచ్చేసేయి

కళ్ళు కొట్టు సింహాచలం సోడాలన్ని లోపల దాచేసి కొట్టు మూసియడానికి తొందరపడ్డాడు రోడ్డమ్మట పోయే జనం వేగం హెచ్చించారు

అక్కడక్కడా ఆకాశంలో ముక్కలు ముక్కలుగా వున్న మబ్బులన్నీ భయంతో బిగుసుకుపోతూ ఒక్కచోట చేరేయి

ఆ నేలమీద అంతవరకూ చక్కటి సుద్దముక్క రంగుల్తో అందాలు పోసుకుని అద్వితీయంగా వున్న ఆ బొమ్మల మీద అప్పుడు జాతి ద్వేషం, మతద్వేషం పురులు విప్పేయి

వాటి కాళ్ళ క్రింద పడిన కుంటి యాసీన్ నలిగి నలిగి చితికి చితికి ముక్కలైపోయాడు

ఆ భీభత్సం చూసి ఒళ్ళు జలదరించిన కారు-మేఘం కరిగి నీరై భీకరంగా గర్జిస్తూ నేలకు జారింది శతసహస్ర ఖండాలుగా విడిపోతూ

తడిచిన శరీరాలు, అలసిన శరీరాలు నిశ్చత్తువను తేగా, తగిలిన గాయాలతో ఎవరికి వాళ్ళే అక్కడి-నుంచి జారుకున్నారు. అప్పటివరకూ తమను కాల్చిన మతద్వేషం మంటలు కురుస్తున్న ఆ వర్షానికి తడచిపోగా

కురిసిన ఆ వర్షపు ధారలు కుంటి యాసీన్ ఆశల్ని వెల్లువలై ముంచివేసేయి బొమ్మలన్ని వర్షానికి కరిగి నీరై చెరిగిపోగా ఆ మధ్య అమాయకంగా ఆహుతైన కుంటి యాసీన్ శరీరం నిర్జీవంగా పడివుంది

వాడి శరీరం చితికిన భాగాలనుంచి ఇంకా కారుతున్న రక్తం వర్షం నీటి పాయలో కలిసిపోయి, ఎంతో ఆర్తితో, ఆకలితో. వాడు అందంగా వ్రాసిన "ఈశ్వర అల్లా తేరే నామ్" అన్న పేర్లను చెరుపు-కుంటూ పల్లానికి జారిపోసాగింది □